క్లుప్తంగా

ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకంగా నిరసన

కోటనందూరు: రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పేరుతో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం పథకానికి వ్యతిరేకంగా ఆటో యూనియన్ సభ్యులు ర్యాలీ చేసి నిరసన తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు ముక్కుడుపల్లి బాబు రావు మాట్లాడుతూ, ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల శాఖ కార్యదర్శి షేక్ పద్మ పాల్గొన్నారు.

అలరించిన క్విజ్ పోటీలు



క్విజ్ పోటీల్లో విజేతలతో బీవీపీ ప్రతినిధులు

తుని: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు భారత్ వికాస్ పరిషత్ చేస్తోన్న కృషి అభినందనీయమని తుని శాఖ గౌరవ అధ్యక్షుడు సూర్యనారాయణరాజు అన్నారు. మంగళవారం తుని బ్యాంక్ కాలనీ సరస్వతీ శిశుమందిర్‌లో బీవీపీ ఆధ్వర్యంలో భారత్ కో జానో (క్విజ్) పోటీలు నిర్వహించారు. పట్టణంలోని 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. సీనియర్స్ విభాగంలో శ్రీప్రకాష్ విద్యానికేతన్ (ప్రథమ), లయోలా ఇంగ్లీష్ మీడియం (ద్వితీయ), జూనియర్స్ విభాగంలో లయోలా కొత్తపేట (ప్రథమ), శ్రీప్రకాష్ విద్యానికేతన్ (ద్వితీయ) స్థానం సాధించాయి. విజేతలకు బీవీపీ తుని శాఖ అధ్యక్షుడు వేణుగోపాల స్వామి బహుమతులను అందజేశారు. బీవీపీ ప్రతినిధులు నెల్లిపూడి నాగేశ్వరరావు, ఎస్.రాజబాబు, చదరం శివాజీ, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ



రావికంపాడులో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

తొండంగి: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని మంగళవారం రావికంపాడు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఏపీ శాక్స్, దిశ ఆదేశాల మేరకు సీఐఎఫ్ లింక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీకి చెందిన వైద్య సిబ్బంది, లింక్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు రామకృష్ణ తదితరులు ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్నారు. దీనిపై యువతతోపాటు అన్ని వయసుల వారు అప్రమత్తంగా ఉండి వ్యాధి నిర్మూలకు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

టీచర్‌కు రాష్ట్ర ఉత్తమ ప్రతిభా పురస్కారం

గోకవరం: మండలంలోని గుమ్మళ్లదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పిట్టా శిరీషకుమారికి రాష్ట్ర ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. పాఠ్య పుస్తక రచయితగా, ఆన్‌లైన్ వీడియో పాఠాలు, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా బోధనా వీడియో రూపకల్పన, పాఠ్య పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ అనుసంధానం, డిజిటల్ కంటెంట్‌లో సమగ్ర శిక్షలో శిరీష కుమారి అందించిన సేవలకు ఈ పురస్కారం లభించింది. పురస్కారాన్ని సోమవారం ఆమె అమరావతిలో సమగ్ర శిక్ష కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి కంది వాసుదేవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం, గోకవరం ఎంఈఓలు గౌరమ్మ, చిమ్మరాజుదొరలు అభినందించారు.

సాంకేతిక మార్పులతో స్మార్ట్ కార్డులు

గండేపల్లి: సాంకేతిక మార్పులతో స్మార్ట్ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని పి.నాయకంపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, మాజీ వైస్ ఎంపీపీ పోతుల మోహన్‌రావు, సర్పంచ్ కందుల చిట్టిబాబు, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: రైస్ కార్డుల స్థానంలో సౌలభ్యంగా, గుర్తింపు కార్డు మాదిరిగా ఉపయోగపడేలా ప్రభుత్వం బియ్యం కార్డుల స్థానంలో రాజముద్రతో స్మార్ట్ రైస్ కార్డులను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడులోని పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. పలువురి లబ్ధిదారులకు ఆమె కార్డులను అందజేశారు. మండలంలోని 47 రేషన్ షాపులున్నాయని, వాటి ద్వారా నిత్యావసరాలు సరఫరా చేస్తున్నామని తహసీల్దార్ సూర్యప్రభ తెలిపారు. మండలంలో 25,841 మందికి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, రాష్ట్ర ఖాదీ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, మాజీ వైస్ ఎంపీపీ బొల్లు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముద్రగడ గిరిబాబు



ధర్మవరంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మురళీకృష్ణంరాజు



జగ్గంపేటలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న జ్యోతుల చంటిబాబు



ఒమ్మంగిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ప్రత్తిపాడులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

సంక్షేమ రాజ ముద్ర

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహానేత
- మహానేతకు నివాళులర్పించిన అభిమానులు, కార్యకర్తలు
- సంక్షేమానికి చిరునామాగా రాజశేఖరుడు



జగ్గంపేట పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తోట నరసింహం

జగ్గంపేట: గోదావరి జలాలను సాగునీరుగా అందించి మెట్టను సస్యశ్యామలం చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ తోట నరసింహం అన్నారు. జగ్గంపేటలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, రాజశేఖర్‌రెడ్డి రైతులకున్న అప్పులు రూ.13 వేల కోట్లు రుణమాఫీ ద్వారా రద్దు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పోలవరం ప్రాజెక్టు ఆయన హయాంలోనే పూర్తి కావాలని కలలు కన్నారని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనిచేశారన్నారు. మెట్ట ప్రాంతంలో భూముల ధర అమాంతం పెరిగిందంటే దానికి కారణం రాజశేఖర్‌రెడ్డి అని పేర్కొన్నారు. జగ్గంపేట నియోజకవర్గానికి విద్య, తాగునీరు, సాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసి వైఎస్ ఎంతో మేలు చేశారన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం నేడు రైతులకు యూరియా కూడా అందకుండా చేసి రైతులను అష్టకష్టాలు పెడుతోందన్నారు. స్థానిక బాలాజీ నగర్‌లో రాష్ట్ర వైఎస్సార్ సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, వివిధ మండలాలకు చెందిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏలేశ్వరం: వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏలేశ్వరం, సి.రాయవరంలో గిరిబాబు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాల ఆద్యుడుగా రాజశేఖరరెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని లింగంపర్తి రోడ్, నర్సీపట్నం రోడ్, పాత బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి, యర్రవరం రోడ్ తదితర ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవిందు, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, కోరాడప్రసాద్, పైల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సి.రాయవరంలో మండల కన్వీనర్ గొల్లపల్లి సురేష్, గుమ్ములూరి వెంకటరమణ, బీశెట్టి అప్పలరాజు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని ధర్మవరంలో ఆయన స్వగృహంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోలా తాతబాబు, కిల్లాడి బాబ్జి, దొడ్డిపట్ల శివ, జువ్వల దొరబాబు, గోనగాని రామ్మూర్తి, రామకృష్ణ, నల్ల వెంకటేష్, దొడ్డిపట్ల కృష్ణ, పోకనాటి వెంకటేశ్వరరావు, దాడి పుత్రయ్య, యాళ్ల యేసు, జువ్వల మునలయ్య, తిమ్మిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. జగ్గంపేట క్యాంప్ కార్యాలయంలో, బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా క్యాంప్ కార్యాలయం నుంచి వైఎస్సార్ సీపీ నాయకుడు బండారు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో చంటిబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి వైఎస్సార్ పాలనలో జరిగిన మేలును వివరించారు. ఆయన అడుగుజాడలలోనే వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో నియోజవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

గండేపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని మురారి, గండేపల్లి గ్రామాల్లో ఆయన విగ్రహాలకు ఎంపీపీ చలగళ్ల దొరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సునిల్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: మండల వ్యాప్తంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని వెఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఒమ్మంగి పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి బులి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. మండలంలోని ధర్మవరం, ఉత్తరకంచి, పెద్దిపాలెం, గజ్జనపూడి, చింతలూరు, యూజే పురం, పోతులూరు, వాకపల్లి, రౌతుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వైఎస్సార్ చేసిన సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జువ్వల సుజాత బాబులు, గొల్లపల్లి దొరబాబు, కొవ్వన గంగారావు, రాపా గుర్రాజు, దొడ్డిపట్ల సోమన్నదొర, జువ్వల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: మండలంలోని ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక హైవేపై ఉన్న శ్రీశారదా వయోవృద్ధ నిలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏడిద రెడ్డినాయుడు, ఎంపీటీసీ సింద్రపు భాస్కరరావు, మాజీ ఉపసర్పంచ్ చిలకమర్తి వెంకటరమణ, ఏనుగుపల్లి శేఖర్, కట్టమూరి కొండబాబు, ఇసుకపాటి సత్తిబాబు, యోగా గురువు తాతపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: మండలంలోని పాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు తోట అయ్యన్న, అడబాల సుబ్బారాయుడు, బూరుగుపూడిలోని పాతంశెట్టి కృష్ణమూర్తి, భూపాలపట్నంలోని బేరి బాబ్జీ ఆధ్వర్యంలో మహానేత విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కిర్లంపూడిలో పార్టీ మండలాధ్యక్షుడు పెనగంటి రాజేష్ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆశపు బద్రి, కర్రి నారాయణమూర్తి, శరకణం సంతోష్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, అడారి రాజుబాబు, యల్లపు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: వైఎస్సార్ సీపీ నేత వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు రౌతులపూడి మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని ఎ.మల్లవరంలో మాజీ ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు అంగూరి లక్ష్మీశివకుమారి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కాకి నాని ఆధ్వర్యంలో మహానేత వర్ధంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని గుమ్మరేగుల, ములగపూడి, బలరామపురం, రాజవరం, ఎస్ఎస్ పట్నం, గిడజాం, బంగారయ్యపేట, శృంగవరం, మెరక చామవరం గ్రామాల్లో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, పార్టీ రాష్ట్ర బీసీ విభాగం అధికార ప్రతినిధి గొల్లు వెంకటరమణ, నాయకులు పోలుపర్తి తాతాజీ, సోమరౌతు తిరుముల వెంకన్నదొర తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నవరం: రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పబ్లిసిటీ సెల్ ఇన్‌ఛార్జి సరమర్ల మధుబాబు, ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, ఎంపీటీసీ దడాల సతీష్, పంచాయతీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కొండపల్లి అప్పారావు, బలువు హరిబాబు, రాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం: రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆయన వర్ధంతి వేడుకలు వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గౌతు స్వామి, అడపా సోమేష్, వెలుగుల రవి, సకురు గుర్రాజు పాల్గొన్నారు.

గోకవరం: రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. మెట్ట ప్రాంతమైన గోకవరం మండలంలో ముసిరిమిల్లి ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలు బీడు వారిన భూములు సాగులోకి వచ్చాయన్నారు. ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి తండ్రి పేరు నిలబెట్టారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుంకర వెంకటరమణ, రాజా, బాడితపోయిన చిన్న, బిజ్జి రాజు, బొర్రా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

తుని: పట్టణంలోని శ్రీరామా థియేటర్ సెంటర్లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు యనమల కృష్ణుడు, తుని పట్టణ శాఖ పార్టీ అధ్యక్షుడు అన్నవరం శ్రీను, రాష్ట్ర మున్సిపల్ విభాగం కార్యదర్శి రేలంగి రమణాగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమ కోసం ఎనలేని సేవలు అందించిన మహానేత రాజన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, పింఛన్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తుని, తొండంగి, కోటనందూరు మండలాల పార్టీ అధ్యక్షులు దుంగల నాగేశ్వరరావు, బత్తుల వీరబాబు, చితంకాయల చినబాబు, నాయకులు పోతల రమణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కలిదిండి సత్యనారాయణరాజు, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు. పట్టణంలోని 30 వార్డుల్లో ఆయన వర్ధంతిని ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

తుని రూరల్: మండలంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా వి.కొత్తూరు, తేటగుంట, రాపాక, డి.పోవరం, టి.తిమ్మాపురం, హెచ్.కొత్తూరు, హంసవరం, జిల్లేడుపాడు, ఎ.అగ్రహారం, ఎస్.అన్నవరం, కె.ఒ.మల్లవరం, వల్లూరు, చేపూరు తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వి.కొత్తూరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పోతల రమణ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీలో వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండంగి: రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు ఘన నివాళులర్పించారు. తొండంగిలో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, పార్టీ నాయకులు మురాలశెట్టి చిట్టబ్బాయి, పెదిరెడ్ల సురేష్, ఎంపీటీసీ శివకోటి ప్రకాష్, మురాలశెట్టి సత్యనారాయణ తదితరులు నివాళులర్పించారు. కొత్తపాకలలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు అంగుళూరి సుశీలరాణి పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రావికంపాడు, పెరుమాళ్లపురం, ఏ.కొత్తపల్లి, పైడికొండ గ్రామాల్లో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కార్యదర్శి సాపిశెట్టి చిన్న, పార్టీ బూత్ కన్వీనర్ల విభాగం రాష్ట్ర జనరల్ కార్యదర్శి బెక్కం చంద్రగిరి, మేడిశెట్టి సుబ్బారావు, సిద్దా శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎ.మల్లవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ తదితరులు



తునిలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



గోకవరంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తదితరులు

వృద్ధుడిపై అక్రమ కేసు దారుణం



ధర్మవరంలో రామరాజుతో మాట్లాడుతున్న ముద్రగడ గిరిబాబు

ప్రత్తిపాడు రూరల్: నడవలేని స్థితిలో ఉన్న 86 ఏళ్ల వృద్ధుడిపై అక్రమ కేసు పెట్టడం దారుణమని వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు తండ్రి రామరాజుపై అక్రమ కేసు పెట్టడాన్ని ఆయన ఖండించారు. మురళీకృష్ణంరాజును ధర్మవరంలోని ఆయన స్వగృహంలో మంగళవారం రాత్రి గిరిబాబు పరామర్శించి కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిబాబుకు రామరాజు ఆరోగ్య పరిస్థితిని మురళీకృష్ణంరాజు వివరించారు. గిరిబాబు మాట్లాడుతూ, తన వ్యక్తిగత పనులు తాను చేసుకోలేని స్థితిలో ఉన్న పెద్దాయనపై అక్రమ కేసు పెట్టడం కూటమి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. రామరాజుపై పెట్టిన అక్రమ కేసుపై ఉన్నత అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 86 ఏళ్ల పెద్దాయనపై ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకుండా కేసు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు గౌతు స్వామి, బెహర దొరబాబు, రామిశెట్టి నాని పాల్గొన్నారు.

నేడు ఎలుకల మందు పంపిణీ

ప్రత్తిపాడు: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం ఎలుకల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి జోకా అమృత తెలిపారు. ఎలుకల వల్ల పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. రైతులకు ఎలుకల బొరియలను గుర్తించడం, వాటి నివారణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. ఎలుకల నివారణకు రైతులంతా సామూహికంగా ఎలుకల నివారణ మందును ఉపయోగించాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎలుకల నివారణకు బ్రోమోడయోలీన్ (ఎలుకల మందు) ను పంపిణీ చేస్తామన్నారు.

ఎలుకల నివారణతో పంటకు రక్ష



వేలంకలో ఎలుకల నివారణ పద్ధతులపై పోస్టర్ ఆవిష్కరించిన ఏఓ

కిర్లంపూడి: సామూహిక ఎలుకల నివారణతో పంటలకు రక్షణ కలుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి సుధామాధురి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేలంకలో ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పంట పొలాల్లోని ఎలుకల బొరియలను గుర్తించారు. ఆమె మాట్లాడుతూ, ఎలుకల బెడద నుంచి పంటలను రక్షించుకోవడానికి బుధవారం మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా బ్రోమోడయాలిన్ మందును అందజేస్తామన్నారు. సామూహిక ఎలుకల నివారణ పద్ధతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎలుకల నిర్మూలనపై అవగాహన

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లిలో మంగళవారం వ్యవసాయాధికారులు ఎలుకల నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఎలుకల బొరియల గుర్తింపు, వాటి నివారణ పద్ధతులు, తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఎలుకల (బ్రోమోడయోలీన్) మందును సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచుకోవాలన్నారు. బుధవారం రైతు సేవా కేంద్రాల్లో ఎలుకల నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ చంద్రమౌళి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ప్రత్యూష, రాజ్యలక్ష్మి, ఎఫ్‌పీఓ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రౌతులపూడి: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద పంటలను నాశనం చేస్తున్న ఎలుక నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మండల వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎలుకల నివారణకు జాగ్రత్తలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక



పెరుమాళ్లపురంలో కమిటీ కార్యవర్గాన్ని అభినందిస్తున్న శాస్త్రి

తొండంగి: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓలేటి శాస్త్రి అన్నారు. మంగళవారం మండలంలోని పెరుమాళ్లపురంలో ఏపీ ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులపై ప్రభుత్వం పనిభారం పెంచిందన్నారు. గతంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అనంతరం ఆపస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంజెర్ల రమణ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. మండల అధ్యక్షుడిగా కె.శ్రీను, ఉపాధ్యక్షులుగా పాత్రుడు, కె.కృష్ణ, నాగేశ్వరరావు, కె.కృష్ణబాబు, మూర్తి, ప్రధాన కార్యదర్శిగా వై.వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు పి.శ్రీలక్ష్మి, నిరీషా వివిధ అనుబంధ విభాగాలకు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

తెగుళ్ల నివారణతో అధిక దిగుబడులు



మల్బరీకి వ్యాపించే తెగుళ్ల గురించి రైతులకు వివరిస్తున్న భువనేశ్వరి

తుని రూరల్: వేరుకుళ్లు, తేమలోపం సకాలంలో గుర్తించి నివారిస్తే మల్బరీలో అధిక దిగుబడులు సాధించవచ్చని సెంట్రల్ సిల్క్ బోర్డు సైంటిస్టు భువనేశ్వరి అన్నారు. మంగళవారం దొండవాకలో కాకినాడ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి రాజేంద్రప్రసాద్ బాబు ఆధ్వర్యంలో మేరా రేషం మేరా అభిమాన్ కార్యక్రమంలో రైతులకు అవగాహన సదస్సు, క్షేత్ర పరిశీలన జరిగింది. ఆమె మాట్లాడుతూ, వేరుకుళ్లు తెగులు సోకడం వల్ల మల్బరీలో మొక్కలు వడిలిపోయి చనిపోతాయన్నారు. ప్రధానంగా భూమి లోపల తేమశాతం 40శాతం కంటే తక్కువ ఉండడం, 35 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు వేరుకుళ్లు తెగులు సోకుతుందన్నారు. మిస్టర్ ప్రో పౌడర్ 50 గ్రాముల మందును పది లీటర్ల నీటిలో కలిపి వేర్లు పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలన్నారు. మల్బరీలో కలుపు నియంత్రణకు మందులు వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం పాడవడంతో పాటు పట్టు పురుగులు చనిపోయే ప్రమాదం ఉందని రాజేంద్రప్రసాద్ అన్నారు. చేబ్రోలు టీఎస్సీ అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ కె.సత్యనారాయణ, టెక్నికల్, జూనియర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతలపై తహసీల్దార్ వివక్ష



స్మార్ట్ కార్డుల పంపిణీని కూటమి నేతలతోనే నిర్వహించాలని తహసీల్దార్ పంపిన సందేశం

రౌతులపూడి: మండలంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఉన్న ఎస్వీ నరేష్ సామాజిక మాధ్యమంలో చేసిన ఓ పోస్టు చర్చనీయాంశంగా మారింది. మండలానికి పూర్తిస్థాయి తహసీల్దారును నియమించకపోవడంతో ఆయనే తహసీల్దారుగా కొనసాగుతున్నారు. ప్రజాప్రతినిధులను లెక్క చేయకుండా కూటమి నేతలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులను పక్కన పెట్టి కూటమి నేతలను మాత్రమే ఆహ్వానించి కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. దీంతో వైఎస్సార్ సీపీ నేతలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో కనీసం తాను ఒక జెడ్పీటీసీని అనే ప్రోటోకాల్‌ను కూడా అధికారులు పాటించట్లేదని జెడ్పీటీసీ గొల్లు చినదివాణం అన్నారు. అంతేకాకుండా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కూడా ఆహ్వానించలేదన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండా కూటమి నాయకులను ఆహ్వానించిన నిర్వహించడం దారుణమని, ఇదేనా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ఇస్తున్న గౌరవమని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వాసిరెడ్డి మంగలక్ష్మి ప్రశ్నించారు.